## క్లుప్తంగా

### 30 మంది కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

**చేజర్ల (సోమశిల):** అనంతసాగరం మండలం చిలకలమర్రి పంచాయతీ గుడిగుంట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు 30 మంది ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరామని తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ముప్పాళ్ల భాస్కర్‌రాజు పాల్గొన్నారు.

### విద్యార్థులకు జెడ్పీటీసీ నగదు ప్రోత్సాహకాలు



విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న జెడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర

**వరికుంటపాడు:** మండలంలోని పెద్దిరెడ్డిపల్లి, కాకొల్లువారిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంగళవారం జెడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర 77వ స్వాతంత్ర్య దినోత్స వేడుకల సందర్భంగా నగదు ప్రోత్సాహకాలు అందించారు. మొదటి ర్యాంకు సాధించిన నిహారికకు రూ.5,116, కాకొల్లువారిపల్లె పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన మానస, వైష్ణవి, చైతన్యకుమార్‌కు రూ.5, 3, 2 వేల వంతున అందించారు. కాకొల్లువారిపల్లెలో క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి మాధవరపు నాగేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు చైర్మన్ నాగరాజు బహుమతులు పంపిణీ చేశారు.

### ఆలయ పునర్నిర్మాణానికి రూ. 50 లక్షల మంజూరు



మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

**కొండాపురం:** పురాతన రామలింగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరు చేసిందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామస్తులందరు కలిసి రూ. 25 లక్షలు చందాలు వసూలు చేసి దేవదాయ శాఖకు డిపాజిట్ చేసినట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లామన్నారు. ఆయన వెంటనే దేవదాయశాఖ మంత్రితో మాట్లాడి వెంటనే రూ. 50 లక్షలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారన్నారు. త్వరలో రూ.75 లక్షలతో ఆలయ పునర్నిర్మాణానికి టెండర్లు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఓరుగంటి పెదమల్లనాయుడు, చిమ్మిలి మాల్యాద్రి, ఓరుగంటి ప్రతాప్, గుడవళ్లూరు ఎంపీటీసీ చినకొండయ్య, చిమ్మిలి రామమూర్తి, మిల్లు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### పోలేరమ్మకు పొంగళ్లు

**ఉదయగిరి:** మండలంలోని గన్నేపల్లి పంచాయతీ మిట్టపల్లెలో మంగళవారం గ్రామదేవత పోలేరమ్మ తల్లికి గ్రామస్తులు పొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పొంగలి సామగ్రిని కొత్తబుట్టల్లో పెట్టుకుని గ్రామోత్సవంగా డప్పు వాయిద్యాల మధ్య ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అనుమానాస్పదంగా మేకల మృతి



**ఆత్మకూరురూరల్ (మర్రిపాడు):** మర్రిపాడు మండలం కృష్ణాపురంలో డబ్బుకొట్టు వెంగయ్యకు చెందిన 9 మేకలు మంగళవారం సాయంత్రం మేతకు వెళ్లి తిరిగి వస్తూ ఉన్న ఫలంగా కుప్పకూలి మృతి చెందాయి. మేతకు వెళ్లినప్పుడు విష పదార్థం ఏదైనా తినడం వల్ల ఈ దుర్ఘటన జరిగి ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### సర్పంచ్‌కు పరామర్శ



**అనుమసముద్రంపేట:** మండలంలోని అనుమసముద్రం సర్పంచ్ కుదారి హజరతమ్మను ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, ఎంపీడీఓ భాస్కర్ మంగళవారం పరామర్శించారు. ఆమె కొంత కాలంగా అనారోగ్యానికి గురై వైద్యశాలలో చికిత్స చేయించుకుని ఇటీవలే ఇంటికి వచ్చారు. వారి వెంట ఈఓపీఆర్‌డీ సంధాని, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెంకటేశ్వర్లు ఉన్నారు.



కావలి: 350 అడుగులభారీ జాతీయ జెండాతో విద్యార్థుల ప్రదర్శన



ఆత్మకూరురూరల్: పతాకావిష్కరణ చేసి మాట్లాడుతున్న ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి



ఆత్మకూరు: కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న సీనియర్ జడ్జిలు



ఆత్మకూరు ఇరిగేషన్ ఆఫీస్‌లో జెండా ఎగుర వేసి వందనం చేస్తున్న ఈఈ ఆర్ వెంకటేశ్వర్లు



దుత్తలూరు: జాతీయజెండా ఎగురవేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

# త్యాగధనుల నిస్వార్థ పోరాటాలతో స్వాతంత్ర్యం

- ఆదర్శవంతమైన సమాజంతోనే స్వాతంత్ర్య స్ఫూర్తి సాధ్యం
- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

**కావలి:** జాతిపిత మహాత్మాగాంధీ వంటి ఎందరో త్యాగధనుల నిస్వార్థ పోరాటాల వల్లనే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, కులాలు, మతాలు, వర్గాలు, ఇతర అంశాలను ప్రాతిపదికగా చేసుకుని సమాజంలో అసమానతలకు తావులేకుండా ఆదర్శవంతమైన సమ సమాజంతోనే సాతంత్ర్య స్ఫూర్తి సాధ్యమవుతుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం, ఇండియన్ రెడ్ క్రాస్ భవనం, ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన జెండా ఆవిష్కణ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమరయోధుల పోరాటాలు, త్యాగాలు స్ఫూర్తిని ఆదర్శాలుగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ పరిధిలో ఉన్న అందరి బాగు కోరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షను వ్యక్తం చేశారు. సమాజంలో రుగ్మతలను ప్రజలందరూ ఐక్యమత్యంతో ఎదుర్కోవాలి, అప్పుడే భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించడానికి బలమైన పునాదులు వేసినవారమవుతామన్నారు. ప్రజలకు స్వాతంత్ర్య అంటే స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉందనే మౌలి సూత్రాన్ని విస్మరించరాదన్నారు. బాధ్యతలు లేని వ్యక్తుల సమూహం ఉన్న సమాజం అశాంతితో ఉండి అస్థిరతకు, అనాగరిక దుస్థితికి దారి తీస్తోందన్నారు. అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు పక్షపాతిగా ఉండి నవభారతాన్ని నిర్మించేందుకు అవసరమైన పటిష్టమైన పునాదులు వేసేలా పరిపాలన చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. పేదల్లో ఆత్మన్యూనతా భావాన్ని పోగొట్టేలా వారికి సామాజిక హోదాలో మార్పు వచ్చేలా పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సమసమాజ స్థాపన సాధ్యమవుతుందన్నారు. కావలి చుట్టు పక్కల నిర్మిస్తున్న రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌తో కావలి నియోజకవర్గ ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పులు చోటు చేసుకోబోతున్నాయని చెప్పారు.

**ఆర్డీఓ కార్యాలయంలో**

స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ వీకే శీనానాయక్ కావలి డివిజన్‌లో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

**వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో**

పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకటనారాయణ, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, కనుపర్తి రాజశేఖర్, షేక్ షాహుల్ హమీద్, చెన్ను ప్రసాద్‌రెడ్డి, మండలి కృష్ణారావు, పేరం వెంకటేశ్వర్లు, అమరా వేదగిరి, తిరువీధి ప్రసాద్, గుర్రం వెంకటేశ్వర్లు, షేక్ చెన్నయ్య, కలికి శ్రీనివాసులురెడ్డి, కలవకూరు శ్రీనివాసులు, మునీర్, మదన్‌మోహన్‌రెడ్డి, చేవురు పద్మ, నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

**ఆరెస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో**

కావలి సమీపంలో ఉన్న ఆరెస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ 24ఏ బెటాలియన్ ఎన్‌సీసీ అధికారి సునీల్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ రామిడ్డి బాలసాకేత్‌రెడ్డి, మహిత దంపతులు పాల్గొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా'ను చాటుతూ దేశ సమైక్యతను పెంపొందించేలా దేశభక్తిని ప్రదర్శించారు.

**రెడ్‌క్రాస్ భవనంలో**

రెడ్‌క్రాస్ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వీకే శీనా నాయక్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెడ్‌క్రాస్ బాధ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కుందుర్తి శ్రీనివాసులు, నాయుడు రాంప్రసాద్ పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో**

కావలి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.మాధవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.



కావలి: ఆర్డీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

**డీఎస్పీ కార్యాలయంలో**

పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎం.వెంకట రమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసులు ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

**భారీ జాతీయ పతాకం**

ఎందరో మహనీయుల ప్రాణత్యాగ ఫలితమే స్వాతంత్రం దినోత్సవమని మహనీయులను స్మరించుకుంటూ ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు కావలి ఐఏఎస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో 350 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థిని విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. మహనీయుల వేషధారణలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి అభినందించారు. ఐఏఎస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

**మువ్వన్నెల రెపరెపలు**

**కావలిరూరల్:** 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రతి పల్లెలోని పాఠశాలు, సచివాలయాలు, ప్రజా వైద్యశాలలు తదితర కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

**బిట్రగుంట:** బోగోలు మండలంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమంత్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మేకల సుజాత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శేఖర్‌బాబు, ఇతర ప్రభుత్వ శాఖల్లో ఆయా శాఖల అధికారులు జాతీయా జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎంపీడీఓ వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**అల్లూరు:** మండలంలో 77వ స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శశిరేఖ, ఎంపీడీఓ శ్రీదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఫణికుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాసుల రెడ్డి, ప్రభుత్వాస్పత్రిలో సూపరింటెండెంట్ కే వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో రెవెన్యూ, మండల ప్రజాపరిషత్ సిబ్బంది, నాయకులు బీద రమేష్, ఉస్మాన్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, సురేంద్ర, భాస్కర్, భక్తవత్సలరెడ్డి, మనోహర్, సుధ, రసూల్, కరుణాకర్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

**స్వాతంత్ర్యవీరులను స్మరించడం మనవిధి**

**ఆత్మకూరు:** దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన స్వాతంత్ర్య వీరులను స్మరించుకోవడం మన విధి అని పలువురు అధికారులు అన్నారు. దేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూరులోని ఆర్డీఓ, డీఎస్పీ, మున్సిపల్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, తదితర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ సాధు కరుణ కుమారి, సీనియర్ జడ్జిలు డి రాజేష్, కాత్యాయినిలు, డీఎస్పీ ఎస్.కోటారెడ్డి, ఇరిగేషన్ ఈఈ ఆర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన గోపారం వెంకట రమణమ్మ, ఆర్‌అండ్‌బీ డీఈ మదన్‌కుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్ శేషారత్నం, ఎంఈఓ నజీర్‌బాషా, హెచ్‌ఎంలు, ఆయా కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో అమరవీరుల గురించి వివరించారు. వారి త్యాగ ఫలమే ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా వాయువులని కొనియాడారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ, జెండా వందనం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



కావలి: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

**మువ్వన్నెల జెండా రెపరెపలు**

**చేజర్ల:** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మరిడినాయుడు, సొసైటీలో అధ్యక్షుడు బూదళ్ల వీరరాఘవరెడ్డి, పలు స్కూళ్లు, కాలేజీల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

**అనంతసాగరంలో**

ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రదీప్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సంతోష్ రెడ్డి, సోమశిలలో ఎస్సై భోజ్యానాయక్ సోమశిల ప్రాజెక్ట్ ఆఫీస్‌లో ఈఈ దశరథరామిరెడ్డి, పలు స్కూళ్లు కాలేజీల్లో జాతీయ జెండా ఎగుర వేశారు.

**రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

**సంగం:** మండలంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. సంగం సీఐ కార్యాలయంలో సీఐ రవి నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నాగార్జునరెడ్డి జెండా ఎగురవేశారు. సంగం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు నాగరాజుతో పాటు రెవెన్యూ సిబ్బంది అంతా సంప్రదాయ దుస్తులతో జెండాను ఆవిష్కరించి వందనం చేసి జాతీయ గీతాన్ని పాడారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గోపినాయక్, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ శ్రీనివాసులరెడ్డి, సంగం గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ మువన్నెల జెండాను ఎగురవేశారు. బాలికలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వెంగారెడ్డిపాళెంలో సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి, తరుణవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, జెండాను ఎగురవేసి చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టారు.

**మురిసిన మువ్వన్నెల జెండా**

**ఆత్మకూరురూరల్:** 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించి జెండా వందనం చేయగా, ఆర్డీఓ కరుణకుమారి, పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో డీటీ రాకేష్, తమ సిబ్బందితో కలిసి పతాకావిష్కరణ చేశారు. ఆర్టీసీ డిపోలో డీఎం కరీమున్నీసా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఆర్టీసీ కార్మికులు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కరటంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతి ఫలితాల్లో 500 పైగా మార్కులు సాధించిన 9 మంది విద్యార్థులకు గార్లపాటి ఫౌండేషన్ తరఫున మాజీ ఎంపీటీసీ వేణుగోపాల్‌నాయుడు రూ.50 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు.

**మర్రిపాడులో..**

**ఆత్మకూరురూరల్(మర్రిపాడు):** మర్రిపాడు మండలంలో 77 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మర్రిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి పోలీసు స్టేషన్ వరకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి 150 మీటర్ల జాతీయ జెండాను ర్యాలీగా ప్రదర్శించారు. పోలీసు స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో ఎంపీపీ గంగవరపు లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, మర్రిపాడు ఎస్సై విశ్వనాథరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు. తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు ఆనంద రావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండలంలోని కృష్ణాపురంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



సీతారామపురం: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ పద్మావతి, తదితరులు

**ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**అనుమసముద్రంపేట:** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఏవీ రమణరావు జెండా ఎగురవేయగా, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి పతాకావిష్కరణ చేశారు. పోలీసు కార్యాలయంలో ఎస్సై నరేష్ జెండా ఎగురవేయగా, సచివాలయంలో సర్పంచ్ షేక్ తాజున్నిసా జెండాను ఎగురవేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

### పేదలకు సంక్షేమ ఫలాలు అందాలి

- ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

**దుత్తలూరు:** అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందినప్పుడే వారి జీవితాలు బాగుపడతాయని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక విశ్వతేజ పాఠశాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్వరాజ్య స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లోని ప్రజలకు పూర్తిస్థాయి సేవలందిస్తున్నారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా పేదల ఇళ్ల ముంగిటకే పథకాలు అందిస్తూ గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని నెలకొల్పారన్నారు. విద్య, వైద్యం, అభివృద్ధి చెందినప్పుడే ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందుతారన్నారు. అనంతరం వివిధ జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు ప్రదర్శనలు చూసి ఆయన మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, మండల జేసీఎస్ కన్వీనరు శ్రీహరినాయుడు, సొసైటీ అధ్యక్షుడు దేవరపాటి సురేంద్రరెడ్డి, యనమల సుబ్బమ్మ, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకుడు ఎల్‌పీ కొండారెడ్డి, తహసీల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీఓ సాయిప్రసాద్, ఎస్సై ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

**గాంధీజీ కలలు సాకారం చేయాలి**

**సీతారామపురం:** మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామస్వరాజ్యాన్ని ప్రతి ఒక్కరూ సాకారం చేసే విధంగా ఆయన అడుగు జాడల్లో నడవాలని ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి పేర్కొన్నారు. ఆమె మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా వందనం చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, రామిశెట్టి తిరుపతయ్య, పీసీ అల్లూరురాజు, మండల జేసీఎస్ కన్వీనరు బాలినేని మాబయ్య, ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు, ఈఓపీఆర్డీ భార్గవి, రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ దుర్గాప్రసాద్, వెంకటరెడ్డి, తిరుపాలు, ప్రసాద్, గుర్రం సుబ్బయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**మువ్వన్నెల జెండా రెపరెపలు**

**జలదంకి:** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జి. వెంకటరమణయ్య, ఎంపీడీఓ శ్రీధర్‌బాబు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పద్మావతి, బ్రాహ్మణక్రాక-1 సచివాలయంలో జెడ్పీటీసీ మేదరమెట్ల శివలీల, సర్పంచ్ ఇండ్ల సుధాకర్ జాతీయజెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. పోలీస్‌స్టేషన్లో ఎస్సై ఆదిలక్ష్మి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం శ్రీధర్‌రావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ శైలజ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శ్రీధర్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ చంద్ర, జలదంకి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి విజయలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. బ్రాహ్మణక్రాక ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 3 నుంచి 10వ తరగతి విద్యార్థులకు కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, సురి శ్రీనివాసులరెడ్డి, సురి వెంకట సుభాషిణి, జలుమూడి రఘురామిరెడ్డి, 2015-16 పాఠశాల పూర్వ విద్యార్థులు నగదు బహుమతులు అందించారు.

**కొండాపురం:** ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొడ్డు అనూరాధ, ఎంపీడీఓ బ్రహ్మయ్య, పోలీస్‌స్టేషన్లో ఎస్సై ఖాజావలి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు రవికుమార్, ఆనందరావు జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.



కావలి: డీఎస్పీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ వెంకట రమణ



ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ గీతం ఆలపిస్తున్న ఎంపీపీ, అధికారులు



అల్లూరు: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ శశిరేఖ, ఎంపీడీఓ శ్రీదేవి, నాయకులు



మర్రిపాడులో 150 మీటర్ల జాతీయ పతాకాన్ని ర్యాలీగా ప్రదర్శిస్తున్న విద్యార్థులు



మర్రిపాడు పోలీసు స్టేషన్‌లో పతాకావిష్కరణ చేసి మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మీదేవి



కరటంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న గార్లపాటి ఫౌండేషన్ చైర్మన్ వేణుగోపాల్



బిట్రగుంట: జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ హేమంత్



జాతీయజెండాను ఎగురవేసి వందనం స్వీకరిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ తదితరులు



ఎంపీడీఓ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ తదితరులు



చేజర్లలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి



సంగం తహసీల్దారు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### మెప్మా సిబ్బందికి ప్రశంసాపత్రాలు



మెప్మా ఆర్‌పీలను సత్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్

**ఆత్మకూరు:** ఆత్మకూరు మెప్మా కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు ఆర్‌పీలకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు అందజేశారు. మంగళవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో విధుల్లో భాగంగా మంచి సేవలు అందించిన ఆర్‌పీలు సుభాషి ణి, విజయలక్ష్మి, సునందలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. చైర్‌పర్సన్ జి వెంకట రమణమ్మ, మెప్మా సీఎంఎం వి అంకయ్య, సీఓ మాధవి, సుష్మ, పద్మజ, ఆర్‌పీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ గౌస్‌బాషా పాల్గొన్నారు.

**స్వాతంత్ర్య దినోత్సవం** సందర్భంగా కావలి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో పలు శాఖల్లో పని చేస్తున్న అధికారులకు మంత్రి అంబటి రాంబాబు అవార్డులు, ప్రశంసలు అందించారు.



మంత్రి అంబటి రాంబాబు నుంచి పురస్కారం అందుకుంటున్న మర్రిపాడు తహసీల్దారు ఆనంద్ రావు



షేక్ బాజీ బాషా, డీఏఓ, ఆత్మకూరు



సుజీవన, ఏపీఎం, చేజర్ల



ఉమామహేశ్వర్‌రెడ్డి, రేంజర్, ఉదయగిరి



రామ్మోహన్‌రావు, రేంజర్, కావలి



పాపిశెట్టి నిఖిల్ సోమశిల ఏఈ



వెంకటేశ్వర్లు, టీబీ యూనిట్ ఉదయగిరి



షాజియా బేగం, డీటీ, సీతారామపురం



గిరిబాబు, సీఐ, ఉదయగిరి



సుబ్రహ్మణ్యం, కంటి వైద్యుడు, ఆత్మకూరు

### కృష్ణయ్య సేవలు మరువలేనివి



**కలిగిరి:** వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత నలతాటి కృష్ణయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. కృష్ణారెడ్డిపాళెంలో నలతాటి కృష్ణయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా కృష్ణయ్య మెమోరియల్ పార్క్‌ను మంగళవారం ప్రారంభించారు. కృష్ణయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పార్క్ ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గౌతమబుద్ధుని విగ్రహాలను అవిష్కరించారు. 50 అడుగుల స్తంబానికి ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నలతాటి కృష్ణయ్య సతీమణి, సర్పంచ్ మహాలక్ష్మమ్మ, విశ్రాంత డీఎంహెచ్ఓ మాశిలామణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.